మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


గురువారం THURSDAY 18.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 314 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


దశమి

గురువారం, సూర్యోదయం: 5-58, సూర్యాస్తమయం: 6-33. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: దశమి సాయంత్రం 5-32 వరకు. నక్షత్రం: ఆశ్లేష ఉదయం 7-56 వరకు, తదుపరి మఖ. వర్జ్యం: రాత్రి 9-27 నుంచి రాత్రి 11-15 వరకు. రాహుకాలం: పగలు 1-49 నుంచి రాత్రి 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-09 నుంచి ఉదయం 11-00 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: ఉదయం 6-09 నుంచి ఉదయం 7-56 వరకు.



**అయోధ్య రాముడికి ఆదిత్య తిలకం**

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు › 7



**కమనీయం.. రాములోరి కల్యాణం**

భద్రాద్రిలో వైభవోపేతంగా సీతారాముల పరిణయం › 3


పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎస్

# తెలంగాణపై బీజేపీ సర్కార్ జల ఖడ్గం

## మన గోదావరి నీళ్లు తమిళనాడుకు

- తెలంగాణ ఆమోదించకపోయినా ఆమోదించినట్టేనట
- గోదావరి-కావేరి అనుసంధానంతో ప్రమాదఘంటికలు
- తమిళనాడులో ఓట్ల కోసం మోదీ-బీజేపీ రాజకీయం
- తెలంగాణ నీటి ప్రయోజనాలకు శాశ్వత విఘాతం
- ఛత్తీస్‌గఢ్ వాటాను తరలిస్తామంటూ కల్లబొల్లి మాటలు
- కృష్ణా జలాల్లోనూ కర్ణాటక, మహారాష్ట్రకు అదనపు వాటా!
- గోదావరిలో మిగులుపై లెక్కలు తేల్చని ఎన్‌డబ్ల్యూడీఏ
- మరో బాబ్లీ, పోతిరెడ్డిపాడులా మారనున్న ఇచ్చంపల్లి
- భావితరాలకు తీరని అన్యాయమని నిపుణుల ఆందోళన

(గుండాల కృష్ణ – హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి), ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): ఆరు దశాబ్దాలపాటు కృష్ణాజలాల్లో తీరని అన్యాయానికి గురైన తెలంగాణకు ఇటు గోదావరి జలాల్లోనూ శాశ్వత విఘాతం కలిగించే కుట్రకు తెరలేచింది. తొమ్మిదిన్నరేండ్లపాటు కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా తేల్చకుండా కాలయాపన చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరో కుతంత్రం చేస్తున్నది. తెలంగాణ గడ్డ మీద నుంచి ఈ ప్రాంతానికి దక్కాల్సిన గోదావరి జలాలను ఏకంగా తమిళనాడుకు తరలించేందుకు రంగం సిద్ధమైంది. 'తెలంగాణ ప్రయోజనాలతో మాకెలాంటి సంబంధం లేదు. అవేవీ మాకు పట్టవు' అనే రీతిలో ఏకపక్షంగా ఈ ప్రాజెక్టును ఆగమేఘాల మీద ముందుకు తీసుకొనిపోతున్నది. నదుల అనుసంధానం ఉద్దేశానికి భిన్నంగా, మహానది నుంచి గోదావరికి మిగులు జలాలు తరలించకుండానే, గోదావరి నుంచి కావేరికి జలాలను తరలించేందుకు 'గోదావరి–కావేరి' నదుల అనుసంధాన ప్రాజెక్టుకు డీపీఆర్‌ను తయారు చేసింది. అసలు గోదావరిలో మిగులుజలాలు ఉన్నాయో, లేవో తేల్చకుండా, ఎలాంటి శాస్త్రీయ అధ్యయనం చేయకుండా, ఏకపక్షంగా ప్రాజెక్టును చేపట్టేందుకు నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ)ని ఉసిగొల్పుతున్నది. 'నెలలో అనుసంధాన ప్రాజెక్టుపై అభిప్రాయాలు చెప్పండి. లేకుంటే అంగీకరించినట్టే (డీమ్డ్‌టు యాక్సెప్ట్) పరిగణిస్తాం' అంటూ మెడ మీద కత్తి పెట్టింది. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఈ ప్రతిపాదనలు పంపి, నెలలో అభిప్రాయాలు చెప్పాలని లేఖ రాసింది. అసలే పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో › 2వ పేజీలో






**ఓటుకు నోటుపై నేడు విచారణ**

తెలంగాణ ఏసీబీ దర్యాప్తు సరిగాలేదు..

కేసును సీబీఐకి అప్పగించాలి : ఆళ్ల › 8




**దేశంలో మోదీవేవ్ లేదు**

బీజేపీ అభ్యర్థి నవనీత్ సంచలన వ్యాఖ్యలు › 7



**కేంద్రంపై కార్పొరేట్ల నియంత్రణ**

మోదీ సర్కార్‌పై రాకేశ్ టికాయిత్ ధ్వజం › 7



**ప్రశ్నించే గొంతుకపై కుట్ర కత్తులు**

సల్వాజీపై నాలుగు నెలల్లో నాలుగుసార్లు దాడులు

ధర్మారం చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల అరాచకం › 3

బీఆర్ఎస్ సోషల్‌మీడియా ఇన్‌చార్జిపై హత్యాయత్నం

### ఎక్కడి కుప్పలు అక్కడే

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించలేదు. టెంట్లు, తాగునీటి వసతి, కూలీల కోసం షెడ్డు ఏర్పాటు చేయలేదు. ఓవైపు ఎండలు దంచి కొడుతుండగా.. బుధవారం పలు చోట్ల అకాల వర్షం ధాన్యం కుప్పలను కకావికలం చేసింది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండనాగారంలో ధాన్యం ఇలా మట్టిపాలైంది. తలదాచుకోవడానికే దిక్కులేని రైతు.. కండ్ల ముందు ధాన్యం తడిసి ముద్దవుతుండటంతో బోరుమంటున్నాడు.



# కలెక్టర్ లోడ్.. రిటర్న్!

- అధికారులు చెప్పినా వడ్ల లారీని తిప్పిపంపిన వ్యాపారులు
- క్వింటా వడ్లూ మిల్లుకు చేరలె.. ధాన్యపురాశులు ఎక్కడివక్కడే
- కాంటాపై సర్కారు కాలయాపన.. కొనుగోలుకు తాలు పేచీ
- కొనుగోలు కేంద్రాల్లో నానా అవస్థలు పడుతున్న రైతులు

యాసంగి వడ్లను అమ్ముకోవడానికి రైతులు అరిగోస పడుతున్నారు. ప్రతికూల వాతావరణంతో పంట తక్కువ పండినా.. సకాలంలో కొనేందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదు. మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా.. రెండు వారాలైనా వడ్ల కాంటాలు జరగడం లేదు. రోజుల తరబడి పడిగాపులు కాసి అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రంలో నుంచి ధాన్యం లోడ్ ఎత్తినా.. మిల్లుకు చేరేది నమ్మకం లేదు. సాక్షాత్తు కలెక్టర్ చెప్పినా మిల్లర్లు లోడ్ దించుకునే పరిస్థితి లేదు. హనుమకొండ జిల్లాలో ఇప్పటివరకు క్వింటాలు వడ్లు కూడా మిల్లులకు చేరలేదంటే అతిశయోక్తి కాదు.

వరంగల్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కొనుగోలు, కాంటాలపై అధికారులకు స్పష్టత లేకపోవడంతో వడ్ల రాశులు ఎక్కడివక్కడే ఉంటున్నాయి. హనుమకొండ జిల్లాలో 18 బాయిల్డ్ మిల్లులు, 40 రా రైస్‌మిల్లులు ఉన్నాయి. 14 మిల్లులకు వడ్లు మిల్లింగ్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కొనుగోలు కేంద్రానికి వస్తున్న వడ్లను అధికారులు కాంటా పెట్టి మిల్లుకు తరలిస్తారు. రైస్‌మిల్లర్లు ఈసారి తాలు సాకు చెప్పి వడ్లు తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వారం క్రితం కమలాపూర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు అన్యాయం చేయవద్దని, తాలు కారణంగా చూపి కాంటాలో కోత పెట్టవద్దని మిల్లర్లను, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సందర్శన తర్వాత స్థానిక అధికారులు అప్పటికప్పుడు లారీలో వడ్లను నింపి మిల్లుకు తరలించారు. నాణ్యత లేదని కారణం చెప్పి మరునాడే వడ్లను తిరిగి కొనుగోలు కేంద్రానికి పంపారు. సాక్షాత్తు కలెక్టర్ ఆదేశాలను కూడా మిల్లర్లు పట్టించుకోలేదు. కొనుగోలు కేంద్రంలోనే రైతులు వడ్లను శుద్ధి చేసి(ప్యాడీ క్లీనింగ్) ఇస్తేనే తీసుకుంటామని › 5 వ పేజీలో

## మరో రైతు బలవన్మరణం



నీళ్లు లేక ఎండిన పంటలు

అప్పులు తీర్చే మార్గం కానరాక ఆత్మహత్య › 5

## కాంగ్రెస్‌కు 'రైతు' కలవరం

- అన్నదాతల ఆగ్రహాన్ని తట్టుకోలేకపోతున్న ప్రభుత్వం
- ఏ హామీ అమలుకాక రైతుల్లో పెరుగుతున్న అసహనం
- ఆ వర్గమంతా దూరమవుతున్నదని హస్తం పార్టీ ఆందోళన
- ఇట్లే కొనసాగితే ఎన్నికల్లో భంగపాటు తప్పదన్న భయం › 5

# నేటి నుంచే నామినేషన్లు



- నేడు లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్
- 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- కంటోన్మెంట్ స్థానానికీ ఉపఎన్నిక
- మే 13న పోలింగ్, జూన్ 4న లెక్కింపు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గురువారం ఎన్నికల నగారా మోగనుంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండగా 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను 29న ప్రకటిస్తారు. మే 13న పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడిస్తారు. నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారు. ఈ ఎన్నికల్లో › 3వ పేజీలో

## గులాబీల్లో నయా జోష్

రెండు సభల్లో కేసీఆర్ సింహగర్జనతో ఉత్సాహం

నేడు అభ్యర్థులకు బీఫామ్‌లు › 3



సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖాన వద్ద రోదిస్తున్న గురుకుల విద్యార్థి ప్రశాంత్ కుటుంబ సభ్యులు; (ఇన్‌సెట్‌లో) ప్రశాంత్

# గురుకుల విద్యార్థి మృతిపై దుమారం

- ప్రశాంత్ మృతిపై భువనగిరి పాఠశాల ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా
- అంత్యక్రియలకు 20 వేలిచ్చిన సొసైటీ

**ప్రశాంత్‌ది ప్రభుత్వ హత్యే**

- 50 లక్షల పరిహారం ఇవ్వాలి
- హరీశ్‌రావు డిమాండ్

భువనగిరి అర్బన్/హైదరాబాద్, ఏప్రిల్ 17: గురుకులాల్లో ఇటీవల వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలు, అస్వస్థత ఘటనలు తల్లిదండ్రులను ఉలికిపాటుకు గురిచేస్తున్నాయి. భువనగిరి గురుకులంలో ఆరోతరగతి విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్ మృతి వారిని మరింత భయాందోళనకు గురిచేసింది. రాజకీయంగానూ ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతున్నది. గురుకులాలపై ప్రభుత్వ శ్రద్ధను ఈ ఘటన తేటతెల్లం చేస్తున్నదంటూ విపక్షాలు మండిపడుతుంటే, ప్రశాంత్ మృతికి › 3వ పేజీలో

# చదువు బరువు ఫీజుల దరువు

- భారీగా ఫీజులు పెంచిన ప్రైవేట్ కాలేజీలు
- రెసిడెన్షియల్ చదువులకు ఏకంగా 3 లక్షలు
- మరికొన్ని కాలేజీల్లో 50 వేలకు పైగా పెంపు
- పట్టించుకోని ఇంటర్ బోర్డు, రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): ఫస్టియర్‌కు రూ.1,760, సెకండియర్‌కు రూ.1,940. ఇవి ఇంటర్ విద్యార్థులు చెల్లించాల్సి ట్యూషన్ ఫీజులు. ఇది పేపర్‌పై మాత్రమే. కాలేజీలు తీసుకొనేది మాత్రం.. ఇంటర్ రెసిడెన్షియల్ ఫీజు ఏడాదికి అక్షరాలా మూడు లక్షలు. పేరున్న కాలేజీల్లో అయితే మరో రూ.50 వేలు అదనం. ఏసీ క్యాంపస్‌కో ఫీజు.. నాన్ ఏసీ క్యాంపస్‌కో ఫీజు.. ఆ క్యాంపస్‌లో అయితే ఓ రేటు. ఈ క్యాంపస్‌లో అయితే మరోరేటు. జేఈఈ, నీట్, లాంగ్ టర్మ్, షార్ట్‌టర్మ్ ఇదీ ఫీజుల వరుస. ఒప్పుకున్న ఫీజులో 70 శాతం ఒకేసారి కట్టాల్సిందే. అది క్యాష్ పేమెంట్ మాత్రమే. ఇలా.. ఇంటర్ చదువులు ఫీజుల దరువుతో మోగిపోతున్నాయి. ఈ ఏడాది ప్రవేశాల షెడ్యూల్ విడుదల కాకముందే కాలేజీలు అడ్మిషన్ల జాతరకు తెరలేపాయి. నిబంధనలు ఉల్లంఘించి.. ఫీజలను భారీగా పెంచేశాయి. ఫిబ్రవరిలో ఉన్న ఫీజులు ఇప్పుడు లేవు.. › 8వ పేజీలో





